


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

18 వ వసంతంలోకి

శుక్రవారం 11 అక్టోబర్ 2024


## భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్)

### సర్వే ప్రక్రియను వేగవంతం : కలెక్టర్



● సర్వే ప్రక్రియకు సంబంధించిన సమగ్ర పత్రాలతో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి. ● డిసెంబర్ లోగా జిల్లావ్యాప్తంగా సంబంధించిన ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియను పూర్తిచేయాలి.

● మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల అధికారులు సమన్వయంతో పని చేయాలి. ● ప్రతి దరఖాస్తుదారునికి ఫోన్ కాల్ ద్వారా సమాచారం అందించాలి ప్రతి సర్వే నంబర్ ను క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి

● పతి దరఖాస్తుదారుడు తమతోపాటు లేఅవుట్ మ్యాప్ రిజిస్టర్ డాక్యుమెంట్ మరియు ఈసీ తీసుకుని వెళ్లి అధికారులకు సహకరించాలి. ● క్షేత్రస్థాయి పరిశీలన కోసం స్పందించిన దరఖాస్తు దారుల వివరాలను వార్డు ఆఫీస్ కి పంపాలి.

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

మిగతా 4లో

## సీఎం చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రం అందుకున్న నిరుపేద విద్యార్థిని



గజ్వేల్ మేజర్ న్యూస్ :-సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నెంటూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెంది జిలాని కూతురు, షహనా బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఉపాధ్యాయ నియామక పత్రం ఎల్బి స్టేడియం లో అందుకోవడం జరిగింది. షహనా కి ప్రభుత్వ ఉద్యోగం రావడం తో గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చేర్మెన్ నిమ్మ రంగా రెడ్డి, కాంగ్రేస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు హర్షం

## శ్రీ ముమ్మాదేవి అమ్మవారికి దర్శించుకున్న మంత్రి ,ఎంపీ, ఎమ్మెల్యే



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో శ్రీ ముమ్మాదేవి నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా బుధవారం నాడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముమ్మాదేవి దర్శనం చేసుకోవడం జరిగింది వారికి ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానం చేయడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, డాక్టర్ వెంకటేశం, నాయకులు శివకుమార్, ప్రవీణ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా - ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు స్థల పరిశీలన

### అందోల్, నారాయణ్ ఖేడ్ నియోజక వర్గాలలో నిర్మాణం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం పుల్కల్ మండలం, బస్వాపూర్ గ్రామం లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. మొదటి దశలో 28 నియోజక వర్గాల లో చేపట్టనున్న ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంలో సంగారెడ్డి జిల్లా అందోల్, నారాయణ్ ఖేడ్ నియోజకవర్గం లలో ఏర్పాటు కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఈ స్కూళ్ల నిర్మాణాలను రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాల శంఖుస్థాపన పనులను ప్రారంభిచాలని ఆర్&బి అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులందరినీ ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించాలని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ కలెక్టర్ మనోజ్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దుర్గామాతలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ పట్టణంలో భక్తి శ్రద్ధలతో ప్రతిష్టించిన దుర్గ మాత విగ్రహాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి దీవెనలు తీర్థప్రసాదాలు స్వీకరించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ వైస్ చైర్మన్ పరశురాం కౌన్సిలర్ విట్టల్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్గొండ, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, బీసీ యువత సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అరుణ్, నారాయణఖేడ్ తాలూకా ఉపాధ్యక్షులు దశరథ్, టౌన్ ప్రెసిడెంట్ సాయి యాదవ్, సంగమేష్, శాస్త్రి నగర్ వాసులు సుదర్శన్, మచ్చేందర్, సంజు, చౌదరి,మార్వాడి గల్లి వాసులు పాండు, సూర్య, కిరణ్, సంతోష్, సాయి తదితరులు ఉన్నారు.



## దుర్గామాత అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని మరుమాముల గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాన్ని జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి గురువారం సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బైరగోని పశుపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి దీవెనలతో గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగా పండి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. అనంతరం హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించి ఫోటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మద్దూర్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, తాజా మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, మాజీ సర్పంచులు సుందరగిరి స్రవంతి పరుశరాములు గౌడ్, ఊట్ల రవీందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మాత సేవలో మంత్రి కొండా సురేఖ

## గోమాతకు పూజలు... మహిళలకు పసుపు బొట్టు అందజేత



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. దసరా నవరాత్రులను పురస్కరించుకొని రహ్మత్‌నగర్ డివిజన్ ప్రతిభానగర్ గోశాల నిర్వాహకుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిన దుర్గామతను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోమాతకు పూజలు చేసి ఆవులకు చేయు పూజలతో కలుగు మంచి ఫలితాలను మంత్రి అక్కడ ఉన్న వారికి వివరించి తెలంగాణ ఆచారాలు, సాంప్రదాయం ఉట్టిపడేలా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు కొండా సురేఖ పసుపు బొట్టు అందజేసి రాష్ట్ర ప్రజలకు, బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి మంత్రిని ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు బండి విష్ణు , సాయి, భరత్, రాజు, కాంగ్రెస్ నేతలు జ్ఞానేశ్వర్, ఎత్తరి అంతయ్య , అడువయ్య, మన్సూర్, శాంతకుమార్, రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులను సన్మానించడం మన అందరి బాధ్యత



హయత్ నగర్, మేజర్ న్యూస్ః కళాకారులను సన్మానించడం మన అందరి బాధ్యత అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. బుధవారం త్యాగరాయ గానసభలో జరిగిన శిఖరం ఆర్ట్స్ థియేటర్, ఉప్పల ఫౌండేషన్ నిర్వహణ, కృష్ణ ఆధ్వర్యంలో భాగంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నమోస్తు దుర్గే విజయ నంది సంగీత నాట్య పరిమళం పుష్కరాల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి డా.సముద్రాల వేణుగోపాల్ చారితో కలిసి శ్రీనివాస్‌గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ కళాకారుల కోసం అవార్డులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అవార్డ్ గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కళాకారులను అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. తెలంగాణ కళాకారులకు పుట్టినిల్లు అని అన్నారు.

# శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో ఘనంగా లక్ష తులసీ పుష్పార్చన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ప్రత్యేక లక్ష తులసీ పుష్పార్చన కార్యక్రమం జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం ఉత్సవమూర్తులకు అభిషేకం, విద్యార్థులకు సరస్వతి హోమం, హంస వాహనంపై స్వామి వారి తిరువీధి ఉత్సవం, సాయంత్రం యాగశాల నందు మూర్తి మంత్ర హోమములు, గజ వాహనంపై తిరువీధిఉత్సవం, రాత్రి 7 గంటలకు డా. ధూళిపాళ మహాదేవ మణి ప్రవచన కర్తచే మహా భారత రహస్యాలు ప్రవచనము కార్యక్రమం జరిగింది. ఉత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పూలనే పూజించే గొప్ప సంస్కృతి మనది



## కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రపంచంలో దేవుళ్లను పూలతో పూజిస్తారు కానీ పూలనే పూజించే ఒక గొప్ప సంస్కృతి తెలంగాణ గడ్డది,ఇక్కడ మహిళలదని వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. బీజేపీ రాష్ట్ర ఎస్టీ మోర్చ ఉపాధ్యక్షురాలు ఉమ మహేశ్వరి ఆధ్వర్యం లో గురువారం వినాయక్ నగర్, కృపా కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడు తూ...బతుకమ్మ ఉత్సవాలు అంటే మహిళలకు ఎంతో ఇష్టమన్నారు. బతుకమ్మ ఆటపాటలతో ఈ పూలపండుగను జరుపుకోవటానికి అందరూ ఉత్సాహం చూపిస్తారని తెలిపారు. తమ చిన్ననాటి నుంచి బతుకమ్మ వేడుక లలో పాలు పంచుకునే వారమని,ఆనాటి రోజులను ఆమె గుర్తు చేసుకున్నారు. తెలంగాణ సంస్కృతిలో మిళితమైన బతుకమ్మ ఉత్సవాలు ఆనాదిగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకురాళ్లు ప్రసన్న, సుశీల, జ్యోతిర్మయి, నాయకులు డాక్టర్ నరసింహ గౌడ్ , భజ్రంగ్, డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్,నీలం శీను, గడప నవీన్, సంతోష్, సాయి సురేష్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

### కాలనీ ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని హస్తినపురం డివిజన్ పరిధిలోని సాయి ప్రకాష్ నగర్ కాలనీ యొక్క నూతన ఆర్చి మరియు సీ.సీ.రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు సత్యంచారి,నాయకులు రవిముదిరాజ్,చీర శ్రీనివాస్,సదానంద్ రెడ్డి మరియు కాలనీవాసులు రాఘవేంద్ర,రామకృష్ణ,ప్రవీణ్ కుమార్,రాజశేఖర్ రావు,నరోత్తం గుప్తా మరియు పలువురు నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్(ఏ ఎంసి)గా కుషాయిగూడ వాసవిశివా నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు నాగిళ్ల బాల్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నాగిళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ నాకు పదవి రావడానికి కృషి చేసిన ఉప్పల్ ఇంచార్జి మంద ముల్ల పరమేశ్వర్ రెడ్డి,మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆల్వాల్‌లో వాడ వాడల్లో

# సద్దుల బతకమ్మ సంబరాలు





ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో వాడ వాడ ల్లో సద్దుల బతకమ్మ సంబరాలు అంబరానంటాయి. ఎటు చూసిన విద్యుత్ దీపాల అలం కరణ, రంగు రంగు ల వస్త్రాల ంకరణ తో మహిళలు బృందాలగా సౌండ్ బాక్సుల్లో హోరెట్టిస్తున్న బతుకమ్మ పాటలకు అనుగుణంగా లాయబద్దంగా మీహిళల బతుకమ్మ ఆట ఆబాలా గోపాలాన్ని అలరించాయి. గురువారం సద్దుల బతకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రకృతి ప్రసాధించిన పూలచెట్లనుండి 101 పూల ను సేకరించి పాలకే ప్రాంథాలనుండి వచ్చి పూలను రాసులుగా పోసి అమ్మడం ఒక్క టైతే, ఆ పూలను ఏరి కుర్చీ పూలతో బతుకమ్మను పేర్చి, పసువుతో చేసిన గౌరమ్మని పైన ఏర్పాటు చేసి సంప్రదాయ బద్ధకమ్మ నేడు అలనాటి పాటలను మరచి , బతుకమ్మ డి. జే పాటలకు నృత్యం చెయ్యడం బతుకమ్మ నవరాత్రుల్లో నిత్యకృత్యామయ్యాయి. తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక అయినా బతుకమ్మ ఆటను అపహాస్యం చేస్తున్నారు. భవిష్యత్తు లో మన సంస్కృతిని నిలబెట్టు కోవాలసిన , బంగారు బతకమ్మ ప్రాషస్త్యాన్ని భావి తరాలకు అందించాలని అన్నారు.ఆల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి ఇంటి లోగిలిలో బతుకమ్మనెత్తిన ఎత్తారు. అనంతరం మహిళలతో కలసి బతుకమ్మను ఆడారు.ఆల్వాల్ డివిజన్ శ్రీ బేకరీ శ్రీనివాస నగర్ కాలనీ లో... సద్దుల బతకమ్మ సందర్భంగా మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వాహంచారు.

# బహుజన బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న విమలక్క

## అక్కారంలో బహుజనుల పూల పండుగ



గజ్వేల్ మేజర్ న్యూస్ :- మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ స్త్రీలు గౌరవంగా జీవించే హక్కులను చాటిచెప్పే బహుజన బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న విమలక్క గజ్వేల్ మండలం అక్కరం గ్రామంలో ఎనిమిదవ రోజు బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న అరుణోదయ సంస్కృతి సమైక్య విమలక్క మాట్లాడుతూ అక్కారం గ్రామం ఆదర్శంగా గ్రామంగా ఎంతో పేరుంది ఆడబిడ్డలను బతికించుకుందామని కులమతంలేని సమాజం కావాలని ప్రకృతిని గౌరవించే విధంగా ఉన్నది .మహిళలు గౌరవిస్తే మన మహిళల మనుగడ బాగుంటుంది ఉంటుంది. గత కొన్ని రోజులుగా మీరు గమనిస్తున్నారు.ప్రతి ఏటా గ్రామాలలోని ఆడే బతుకమ్మ ఏ విధంగా ఉంది ఈసారి ఎలా ఉంది ప్రకృతి స్త్రీలు బతుకమ్మ నవధాన్యాలతో కూడిన బతుకమ్మ పూల పండుగ ఇన్ని విదాలుగా చెప్పుకున్న సందర్భంలో శ్రమజీవుల పండుగ బహుజనల పండుగ పూల పండగ ఇన్ని విధాలుగా చెప్పుకున్నటువంటి బతుకమ్మ. దేశవ్యాప్తంగా అనేక చోట్ల మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు అన్ని రకాల హింసలు జరుగుతున్నాయి .ఈ హింసల పై మహిళలు అత్యాచారాలకు వ్యతిరేకంగా మనమంతా కూడా ఉద్యమిస్తేనే అవన్నీ అరికట్ట పడతాయని పట్టణాల నుండి గ్రామాలకు పాకినటువంటి గంజాయి మద్యపానాన్ని నిషేధిస్తేనే సమాజం బాగుపడుతుంది. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారం దాడులు ఆగుతాయని అందరికీ స్పష్టంగా వివరిస్తూ ప్రభుత్వం కూడా వీటిపై చొరవ చూపాలని బహుజన బతుకమ్మ గుర్తు చేస్తుంది. చెరువులను వాగులను వంకలను అడవులను గుట్టలను మనం కాపాడుకుంటేనే బతుకమ్మ బతుకుతుంది. బతుకమ్మ లోనే అమ్మ ఉంది ఆ అమ్మను కాపాడుకుంటే మనమంతా క్షేమంగా ఉంటామని బహుజన బతుకమ్మ చాటి చెబుతుంది. ఈరోజు అక్కారం గ్రామనికి చేరుకుంది రేపు సద్దుల బతుకమ్మ హైదరాబాదులోని సద్దుల బతుకమ్మ ఉత్సవమే కాకుండా ఉద్యమమే అని చెప్తూ బహుజన బతుకమ్మ కార్యక్రమంలో మీరంతా బాగా సాములు కావాలని తప్పనిసరిగా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని అక్కలకు తమ్ములకు అందరికీ విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ సత్తయ్య ,రాజయ్య, జిల్లా కార్యదర్శి శంకర్,యాదగిరి,రామచంద్రం,సుమిత్ర డైనోసార్ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి,పి ఎస్ ఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 8వ వార్డులో ఘనంగా బతుకమ్మ సంబరాలు



తూప్రాన్, మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి 8వ వార్డు పోతరాజ్ పల్లి, రావెల్లితో పాటు తూప్రాన్ పట్టణంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. తూప్రా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ లావణ్య దుర్గారెడ్డి ఆధ్వర్యంలో గురువారం బ్రతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ అని, పూలనే దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని కౌన్సిలర్ లావణ్య దుర్గారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గీతారెడ్డి కాలనీ నల్లోల్ల కుంట, కొత్త చెరువుల వద్ద కౌన్సిలర్ లావణ్య దుర్గారెడ్డి లు తమ సొంత ఖర్చులతో బ్రతుకమ్మ ఘాట్లను సుందరీకరించారు. మిరుమిట్లు గొలిపే లైటింగ్, డీజే సౌండ్ సిస్టమ్ ల సవ్వడి లో అందంగా ముస్తాబై తీరొక్క పూలతో బ్రతుకమ్మలను అందంగా పేర్చి, ఆడ పడుచులు తమ ఆటా పాటలతో అలరించారు. దీంతో తూప్రాన్ లో బ్రతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు మహిళలు, చిన్నారుల ఆట, పాట

చిలప్ చెడ్, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన చిలప్ చెడ్, గౌతపూర్ గ్రామంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో బతుకమ్మ పండుగ ను పూవ్వులతో బతుకమ్మను పేర్చి పూజించి బతుకమ్మ పాటలు పాడుతూ మహీళలు కోలాటం, ఆట పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతపూర్ గ్రామ తాజ మాజీ సర్పంచ్ స్వరూప విఠల్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి మహిళ ఎంత ఉత్సాహంగా చిత్తు చిత్తుల బోమ్మా శివుని ముద్దుల గుమ్మ, బంగారు బోమ్మా దొరుకే నమ్మో ఈ వాడలోన





అంటూ బతుకమ్మ ఆడుతూ పూర వీదుల గుండా గ్రామంలో బతుకమ్మ పండుగను మహిళలు ఆట పాటలు, చిన్నారుల సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రతి సంవత్సరం బతుకమ్మను పూవ్వులతో పూజించడం తెలంగాణ సాంప్రదాయ పద్ధతి అని గ్రామ మాజీ సర్పంచ్ స్వరూప విఠల్ అన్నారు. ఈ బతుకమ్మ సంబరాలలో గ్రామస్థులు, మహిళలు, గ్రామ పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ పట్టణానికి చెందిన వీరన్న కి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు 18,000 రూపాయల చెక్కును మరియు వెంకటాపూర్ తండాకు చెందిన అన్ని బాయి కి 16,000 రూపాయలు వారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్ కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు నల్గొండ మాజీ ఎంపీటీసీ చాంగి భాయ్ భక్ష నాయక్,మాజీ ఉప సర్పంచ్ మారుతి సుధాకర్ సుందా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయానికి మైక్ సెట్ బహుకరించిన జయమ్మ ఫౌండేషన్

## చైర్మన్ గుల్లపు మచ్చేందర్

కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ కృష్ణపూర్ గ్రామస్తుల కోరిక మేరకు గురువారం హనుమాన్ దేవాలయం నందు మైక్ సెట్ ఏర్పాటు చేసి టెంకాయ కొట్టి ప్రారంభించి అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆ భగవంతుని ఆశీస్సులు తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని కోరుకున్న జిఎంఆర్





ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ అనంతరం గ్రామస్తులు గుల్లపు మచ్చేందర్ ని మరియు జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులకి సన్మానం చేసి ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు కృష్ణపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి కృష్ణపూర్ ఉప సర్పంచ్ ఈశ్వర్ మరియు మాలదొడ్డి నారాయణ పూజారి లక్సయ్య కృష్ణపూర్ గ్రామ-స్తులు తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ చీరల పంపిణీ



కొండాపూర్, మేజర్ న్యూస్ :మండల పరిదిలోని చెర్ల గోపులారం, గుంతపల్లి గ్రామంలో గత రెండు రోజుల నుండి గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పడమటి అనంత్రెడ్డి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనంత్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత 9 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం కులమతాలతో సంబందం లేకుండా బతుకమ్మ పండుగకు చీరలు పంపిణీ చేసేదని తెలిపారు. దీంతో గ్రామంలోని ప్రతి మహిళ ఎంతో సంబుర పడుతూ కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీరలను దరించి బతుకమ్మ ఆడుతూ సంబురపడేదని గుర్తు చేశారు. ప్రస్తుతం పండుగ సమయంలో అనేక మంది మహిళలకు బట్టలు కొనేందుకు డబ్బులు లేకపోవడంతో పండుగకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీపై మహిళలు ఆనాటి ప్రభుత్వమే బాగుండే అని, రంజాన్ కు మైనార్టీ సోదరులకు, క్రిస్టమస్కు క్రైస్తవ సోదరులకు ఇలా ప్రతి పండుగకు దుస్తులు పంపిణీ చేసేవాడని గుర్తు చేసుకోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రత్నయ్య బీఆర్ఎస్ నాయకులు ప్రేమానందం, సతీష్ నవీన్,వంశీ, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

## 'పనిచేసే చోట మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం' ఇతివృత్తంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,

పటాన్ చెరు మేజర్ న్యూస్...హైదరాబాద్ లో 'ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని' గురువారం నిర్వహించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వృత్తిపరమైన వాతావరణంలో మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం ప్రాముఖ్యతను చాటి చెప్పారు.మానసిక ఆరోగ్యం, దాని ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి బృంద చర్చలు, వక్తృత్వ పోటీలు, విలువలను చాటి చెప్పే ప్రదర్శనలు ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ అంశంపై ఓ చలన చిత్ర ప్రదర్శనతో పాటు స్వాంతన చేకూర్చే మాటల పేరుతో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వీటిలో పాల్గొన్న వారికి రోజువారీ జీవితంలో, ముఖ్యంగా కార్యాలయంలో మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతపై లోతైన అవగాహనను కల్పించారు.'మానసిక స్థితిస్థాపకతను నిర్మించడం: కళాశాల





నుంచి కెరీర్ కు పరివర్తనలో వృద్ధి చెందడం' అనే అంశంపై నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఉడాన్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రియాంక శర్మ, ప్రముఖ బహుళజాతి సంస్థ కార్పొరేట్ సైకాలజిస్ట్ దేబన్ విట్టా కహలీ, గీతం అధ్యాపకులు ప్రొఫెసర్ డీఆర్ పీ చంద్రశేఖర్, డాక్టర్ సాకిబ్ ఖాన్, సుబ్బు పేటేటి, డాక్టర్ నవ్య సంకీర్తన, విద్యార్థిని దీక్షిత తదితరులు పాల్గొన్నారు. మానసిక ఆరోగ్యం గురించి బహిరంగ చర్చలను ప్రోత్సహించడం, ప్రతిష్టకు మచ్చతెచ్చే వాటిని ముందుగానే నివారించడం, వ్యక్తిగత, వృత్తిపరమైన కార్యకలాపాలలో ప్రజలు ఎదుర్కొనే మానసిక క్షేమ సవాళ్లను ప్రతిబింబించేలా ఇందులో పాల్గొనే వారిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు సాగాయి. వీటిని నిర్వహించడం ద్వారా, గీతం హైదరాబాద్ మానసిక ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, అందుబాటులో ఉన్న సహాయక వ్యవస్థలపై అవగాహన పెంచే ప్రపంచ ఉద్యమానికి తనవంతు చేయూతను అందించింది.

## బతుకమ్మ ఘాట్ ల వద్ద పండుగ ఘనంగా నిర్వహించడానికి సకల సౌకర్యాలు : కలెక్టర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. : సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డలు ఘనంగా నిర్వహించుకునేలా బతుకమ్మ ఘాట్ల వద్ద సకల సౌకర్యాలు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారుగురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో బతుకమ్మ ఘాట్ ను సంబంధిత మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్ రజనీతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండుగ కన్నుల పండుగగా నిర్వహించుకునేలా బతుకమ్మ ఘాట్ల వద్ద ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలు కల్పించామని బతకమ్మ పండుగ సందర్భంగా ప్రజల బ్రతుకులు బాగుండాలని గౌరమ్మ తల్లిని వేడుకుందామన్నారు. బతుకమ్మ పండుగ మన వారసత్వ పండుగ అని అన్నారు. మహిళలు ఆటపాటలతో పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు.

# భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్)

## సర్వే ప్రక్రియను వేగవంతం : కలెక్టర్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. బీ. భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం రామాయణపేట మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లి మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా



పరిశీలించుకొని, దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయాలన్నారు.వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే ముందు అవి ప్రైవేటు స్థలమేనా (లేక) ప్రభుత్వ స్థలమా అనేది నిర్ధారించుకోవాలన్నారు.క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడానికి ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందిస్తే, వారు ప్లాట్ స్థలంలో అందుబాటులో ఉంటారన్నారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ లో, ఆర్డీఓ కార్యాలయం లో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలన్నారు మెదక్ జిల్లాకు సంబంధించి (27,725) అప్లికేషన్ లు వచ్చాయని, ఇందులో 437 అప్లికేషన్ లకు చెందిన సర్వే పూర్తయ్యిందని, మొత్తం ఎల్ఆర్ఎస్ ప్రక్రియ డిసెంబర్ లోగా పూర్తికావాలని సూచించారు. ఏ సర్వే నంబర్ కు ఎక్కువ అప్లికేషన్ లు ఉంటాయో ముందుగా వాటిని వేరు చేసి అక్కడికి మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ బృందం అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించాలన్నారు.అలాగే ఎల్ఆర్ఎస్ కు వచ్చిన సర్వే నంబర్ లన్నీ క్రమ పద్ధతిలో ట్రాకింగ్ షీట్ ఒకటి పెట్టుకొని, ఎంత మంది దరఖాస్తుదారులు స్పందించారు, బృంద సందర్శన ఎప్పుడు అయ్యింది, పేమెంట్ అయ్యిందా? లేదా? తదితర వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఆ ట్రాకింగ్ షీట్ లో నమోదు చేసుకుంటేనే ప్రతి రోజూ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పర్యవేక్షణ పక్కాగా జరిగి, ఎల్ఆర్ఎస్ పూర్తవ్వడానికి దోహదపడుతుందన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామాయంపేట తాసిల్దార్ రజని, మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపకారవేతనాల కొరకు పోస్టల్ పేమెంట్ బ్యాంక్‌లో ఖాతా తెరవచ్చు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024-25 విద్యా సంవత్సరంకు ఉపకార వేతనాల దరఖాస్తుకు ప్రకటన వెలువడినది. వివిధ కోర్సులు ప్రీ మెట్రిక్, ఇంటర్, డిగ్రీ, పీజీ మరియు ఇతర కోర్సులకు అడ్మిషన్లు అయిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడమైనది మరియు విద్యార్థుల యొక్క స్కాలర్షిప్ కోసం ఖాతా తేరుచుటకు పోస్ట్ ఆఫీసు నందు పోస్టల్ పేమెంట్ బ్యాంకు సౌకర్యము కలదు. కావున వివిధ కళాశాలలో వివర కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్.సి విద్యార్థులు (ఫ్రెష్ మరియు రెన్యూవల్) ఉపకార వేతనాలు ( మెస్ ఫీజ్ మరియు ఫీజు రియంబర్స్ ఛార్జీలు పొందేందుకు ) తాము పోస్ట్ ఆఫీసు నందు పోస్టల్ పేమెంట్ బ్యాంకు ఖాతా ద్వారా కూడా అప్లై చేసుకోవచ్చు అని . టి. అఖిలేష్ రెడ్డి, ఉప సంచాలకులు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ సంగారెడ్డి జిల్లా ప్రకటనలో తెలియజేసారు. అలాగే ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ విద్యార్థులకు ఈ సమాచారం తెలియజేసీ వారిచే బ్యాంక్ ఖాతాలు ఫోస్టల్ పేమెంట్ బ్యాంక్స్ ద్వారా కూడా స్కాలర్షిప్ అప్లై చేయవచ్చు అని వారికి తెలియచేసీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరడమైనది.

## సాంప్రదాయంగా ఘనంగా బతుకమ్మ వేడుకలు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ పుష్పనగేష్ తన నివాసం నుంచి ఊరేగింపుగా బతుకమ్మ ను శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ లో తెచ్చి,వేదపండితులతో గౌరీ పూజ చేసి బతుకమ్మ సంబరాల కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలు స్థానిక గ్రామా ప్రజలు అందరు పెద్ద ఎత్తున పాల్గొని,బతుకమ్మ పండుగ జరుపుకుని,ముస్తాబు చేసి అలంకరించిన బతుకమ్మ ను తెచ్చి బతుకమ్మ ఆడడం జరిగింది.అలాగే ఉత్తమ బతుకమ్మలను ప్రభుత్వ ఉపాధ్యాయులు,పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పాల్గొని,మొదటి బహుమతి,రెండవ,మూడవ బహుమతి ఎంపిక చెయ్యడం జరిగింది.ముఖ్య



అతిధిగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి సతీమణి గూడెం యాదమ్మ గారు పాల్గొని మొదటి బహుమతిగా 20,000 రూపాయిలు పోలీస్ మేఘమాలా,రెండవ బహుమతిగా 15,000 రూపాయిలు ఆలూరి ప్రవీణ,మూడవ బహుమతిగా 10,000 రూపాయిలు ఊరెళ్ళ అనిత గారికి అందచేసిన ముఖ్య అతిధులు.గ్రామా పెద్దలు,అన్ని కులస్థుల నాయకులూ అందరు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట తో పాటు ఆయా గ్రామాలలో గురువారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.. మహిళలు పలు రకాల పువ్వులతో బతుకమ్మలను .. గౌరమ్మలను పేర్చి ఆయా ప్రధాన పలు కూడాల్లలో ఉంచి మహిళలు బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ ఘనంగా జరుపుకున్నారు.. అనంతరం పేట శివారులోని బతుకమ్మ కుంట.. తిరుమలాపూర్ చెరువులలో మహిళలు బతుకమ్మలను గౌరమ్మలను నిమజ్జనం చేశారు.. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

# సింగూర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

పుల్కల్ మేజర్ న్యూస్ :.ఆందోల్ నియోజకవర్గంలో ని పుల్కల్ తొమ్మిది రోజులపాటు నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ సంబరాల ను గురువారం నాడు ఆయా గ్రామాల్లో తీరొక్క పూల తోటి మహిళలు భక్తి శ్రద్ధాలతో బతుకమ్మలను ముస్తాబు చేసి గ్రామాల నడిబొడ్డున అట్టి బతుకమ్మలను భాజా భజంత్రీలతో మహిళలు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను హనుమాన్ దేవాలయం దగ్గర పెట్టి పలు రకాల ఆటపాటలతో ఆటలు ఆడమే కాకుండా ఈ బతుకమ్మ పండుగను ఎందుకు జరుపుకుంటారో వారి పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆటలు ఆడమే కాకుండా కోలాటాలు వేస్తూ మహిళలు చిందులు వేశారు అట్టి బతుకమ్మలను చూసేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో సింగూర్ లో కాకుండా వివిధ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది సాయంత్రం 6 గంటల వరకు బతుకమ్మ విశిష్ట గురించి మహిళలు భారీ సంఖ్యలో హాజరై బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అనంతరం ఊరి పొలిమేరలో ఉన్న చెరువులలో అట్టి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. సింగూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉ ఒదన్నారు. బతుకమ్మల నిమజ్జనం కోసం సింగూర్ గ్రామంలో ని ప్రాజెక్టు లో బతుకమ్మ కు గంగమ్మ ఒడికి చేర్చారు. మండలం లోని వివిధ గ్రామాల లోని చెరువులను గ్రామ కార్యదర్శులు మహిళలకు ఇలాంటి ఇబ్బందులు



తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేయడమే కాకుండా అట్టి చెరువుల వద్ద విద్యుత్ దీపాలను సైతం ఏర్పాటు చేశారు దీంతో మహిళలు భక్తిశ్రద్ధలతో తమ బతుకమ్మలను నిమజ్జనం చేశారు చెరువుల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేసినందుకు గ్రామ కార్యదర్శులకు ఆయా గ్రామాల మహిళలు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సద్దుల బతుకమ్మతో సమాప్తం

కొల్చారం మేజర్ న్యూస్: తెలంగాణ వ్యాప్తంగా పెద్ద బతుకమ్మ చదువుల బతుకమ్మ తో సమాప్తం పక్కన చిన్న బతుకమ్మ కూడా ఉంటుంది అలాగే పసుపుతో చేసిన గౌరమ్మను చేసి ఆ గౌరవం పూజిస్తారు తొమ్మిది రోజుల బతుకమ్మ చివరి ఘట్టానికి చేరుకుంది ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన వేడుకలు చివరికి చెద్దుల బతుకమ్మ తో ముగిస్తారు చద్దుల బతుకమ్మ వీలైనాన్ని రకరకాల పూలతో పెద్ద బతుకమ్మ పేర్చి పక్కన చిన్న బతుకమ్మ పెడతారు దీనికి తోడు పసుపుతో కూడిన గౌరమ్మ పెట్టి అక్కా చెల్లెళ్ళు బతుకమ్మ ఆటపాటలతో చివరికి ఆ గౌరమ్మను పంచుకొని



ముఖానికి పసుపుతో కూడిన గౌరమ్మను ముఖానికి పెట్టుకుంటారు ఈ చద్దుల బతుకమ్మ ఊర్లలో పెద్ద సందడితో ఊరంతా వచ్చి మహిళలు బతుకమ్మ పాట చూస్తారు పువ్వులనే దేవత రూపంగా మలిచే ఈ బతుకమ్మ పండగ తెలంగాణ ఆడపడుచులు ఈ పండగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు ఈ బతుకమ్మ అంటే మహిళలకు ఎంతో సంతోషంగా చేసుకుంటారు ఊరంతా కలిసి బతుకమ్మ ఆడి పాడి చివరికి చెరువు కట్ట పైకి వెళ్లి గంగమ్మకు సమర్పిస్తారు మళ్ళీ వచ్చే బతుకమ్మ పండగ వరకు ఎదురుచూస్తూ ఉంటారు తెలంగాణలో మహిళలకు ఈ పండగ గొప్ప పండగ చెప్పుకోవచ్చు

## గంగమ్మ ఓడికి బతుకమ్మ ఆట పాటలతో పండుగ సంబరాలు

మునిపల్లి మేజర్ న్యూస్: మండల పరిదిలోని అల్లాపూర్, చిన్నచెల్మెడ, గోప్లారం, పెద్ద చెల్మెడ, తాటిపల్లి, భూసారెడ్డిపల్లి గ్రామాలలో బతుకమ్మ పండుగ ను పూవ్వులతో బతుకమ్మను పేర్చి పూజించి బతుకమ్మ పాటలు పాడుతూ మహీళలు కోలాటం, ఆట పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా చిన్నచెల్మెడ గ్రామ తాజ మాజీ సర్పంచ్ విజయ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం కులమతాలతో సంబందం లేకుండా బతుకమ్మ పండుగను గ్రామంలోని ప్రతి మహిళ ఎంత ఉత్సాహంగా బతుకమ్మ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలనును దరించి బతుకమ్మ ఆడుతూ సంబురపడేదని గుర్తు చేసుకున్నారు. అంతకుముందు





మండల పరిధిలోని అల్లాపురంలో మాజీ సర్పంచ్ నాగారాణి నారాయణ గ్రామ మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. గ్రామంలో బతుకమ్మ పండుగను మహిళలు ఆట పాటలు, చిన్నారుల సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రతి సంవత్సరం బతుకమ్మను పూవ్వులతో పూజించడం తెలంగాణ సాంప్రదాయ పద్ధతి అని చిన్నచెల్మెడ గ్రామ తాజ మాజీ సర్పంచ్ విజయ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు, మహిళలు, చిన్నారులు ఆటహాస్యంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి.

## ఘనంగా బతుకమ్మ పండుగ



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: మండల కేంద్రమైన రేగోడుతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం బతుకమ్మ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను ముస్తాబు చేసి తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. అనంతరం స్థానిక కుంటలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. బతుకమ్మలను తీసుకువెళ్తుండగా రోడ్డు మార్గం మొత్తంగా సందడిగా మారింది.

### నేరడిగుంటలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



అందోల్ మేజర్ న్యూస్.....ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో గురువారం నాడు సద్దుల బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. తీరొక్క పూలతో గౌరమ్మను అలంకరించుకొని పూజలు చేసి గల్లీ గల్లీ నుండి డప్పు చప్పుళ్లతో డీజే చప్పుళ్లతో గ్రామ చావిడి వద్దకు చేరుకొని కోలాటాలు,బతుకమ్మ పాటలు పాడుతూ పండగను ఘనంగా జరుపుకున్నారు. పూలతో దేవుళ్లను పూజలు చేస్తాం కానీ పూలకు పూజలు చేసే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ఆచారం ఇంత గొప్ప ఆచారాన్ని మహిళలు గొప్పగా జరుపుకుంటారు.కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చందులత వీరమల్లప్ప,మాజీ ఉపసర్పంచ్ గున్నాల నాగప్ప, గ్రామ పెద్దలు మిద్దెల రాజిరెడ్డి,పత్తి వీరేశం,మైలుగుండ్ల మల్లప్ప, సంగమేశ్వర్,శ్రీదర్ రెడ్డి,సంగెం శంకరయ్య,అన్ని యువజన కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు,కార్యక్రమం మహిళలను ప్రోత్సహించి అందరూ కలిసి ఆడేవిదంగా యువకుడు సంగెం యాదగిరి కృషి అభినందనీయం

### ఊరూరా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



చౌటకూర్ మేజర్ న్యూస్....తెలంగాణ ఆచార సాంప్రదాయాలకు ప్రతీక ,మన ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకంగా నిలిచే, పువ్వులను దైవంగా కొలిచే ఏకైక పండుగ సద్దుల బతుకమ్మ వేడుకలు ఉమ్మడి పుల్కల్ మండలంలో అన్ని గ్రామాలలో మహిళల ఘనంగా జరుపుకున్నారు. అందంగా అలంకరించుకున్న బతుకమ్మలను గ్రామాల్లోని ప్రధాన కూడలి వద్ద ఒక చోట చేర్చుకొని ఆటలు వాడుతూ పాటలు పాడుతూ ఉత్సవాలను డీజే పాటలతో డాన్సులు చేస్తూ ఆనందంగా సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. గ్రామం నుండి చెరువుల వరకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. బతుకమ్మలను గ్రామ శివారులో గల చెరువులో నిమజ్జనం చేశారు.

### తహసీల్దార్ల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు

# రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సత్కరించిన టిజీటిఏ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు ఎన్నికల్లో బదిలీ చేసిన తహసిల్దార్లను తిరిగి వారి,వారి జిల్లాలకు బదిలీ చేసేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,సి.సి.ఎల్.ఏ. నవీన్ మిట్టల్‌లు తగిన ఆదేశాలు జారీ చేయడంతో గురువారం టీ.జి.టీ.ఏ. రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు,ప్రధాన కార్యదర్శి రమేష్ పాక,సెక్రెటరి జనరల్ ఫూల్‌సింగ్ చౌహాన్‌లు ప్రత్యేకంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డినికల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసిల్దార్లను సొంత జిల్లాలకు తిరిగి వెళ్ళేందుకు తగిన అవకాశం కల్పించాలంటూ తహసిల్దార్స్ అసోసియేషన్ పలుమార్లు రాష్ట్ర మంత్రికి,సి.సి.ఎల్.ఏ.కు వినతిపత్రాలను సమర్పించి,మొర పెట్టుకున్నారు. ఎట్టకేలకు వారి మొరను రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, నేడు వారి ఫలితం ఫలించడంతో,వారు రాష్ట్ర ప్రభుత్వానికి,రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిగార్కి, సి.సి. ఎల్.ఏ. నవీన్ మిట్టల్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇటీవలే రాష్ట్ర రెవెన్యూ మంత్రితో జరిగిన ముఖాముఖి సమయంలోను బదిలీలకు సంబంధించిన విషయాన్ని టి.జీ.టీ.ఏ. బలంగా తమ వాణిని రాష్ట్ర మంత్రివర్యులకు వినిపించడంతో, ఎట్టకేలకు బదిలీలకు సంబంధించిన ఐచ్చికాలను ఇచ్చుకోవల్సిందిగా తహసిల్దార్లకు తగిన అవకాశం కల్పిస్తూ ఈమేరకు సి.సి.ఎల్.ఏ. ఆదేశాలను జారీ చేసింది. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసిల్దార్లను తిరిగి వారి సొంత జిల్లాలకు బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవడంపట్ల టీ.జీ.టీ.ఏ. రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాకసెక్రెటరి జనరల్ ఫూల్ సింగ్ చౌహాన్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత,ఆసక్తి,అవకాశం ఉన్న ప్రతి తహసిల్దార్‌లను బదిలీకి తగిన అవకాశం కల్పించాలని వారు కోరారు. ఎన్నికల బదిలీల విషయంలో ఇప్పటికే కొంత జాప్యం జరిగిందని, ఎలాంటి షరతులు లేకుండా ఎన్నికల సమయంలో బదిలీ అయిన ప్రతి తహసిల్దార్‌కు సొంత జిల్లాలకు వెళ్ళే విధంగా అవకాశం కల్పించాలన్నారు. ప్రతి తహసిల్దార్‌కు బదిలీ అవకాశం కల్పించేందుకు టీజీటీఏ కృషి చేస్తుందని, ఏవరుకూడా ఆందోళన చెందవల్సిన అవసరం లేదన్నారు.

### తెలంగాణ సాంస్కృతిక చిహ్నం సద్దుల బతుకమ్మ

#### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ఆడపడుచులు పువ్వులను పూలతో పూజించే పండుగ ఈ ఒక్క సద్దుల బతుకమ్మ పండుగ. తెలంగాణ రాష్ట్రం అంతా కూడా ఈ రోజు ఆడపడుచులు భక్తి భావంతో నిర్వహించు ఈ పండుగ మన రాష్ట్ర సాంస్కృతిక చిహ్నం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. ఈ రోజు యువమోర్చా జిల్లా కోశాధికారి గంగా ఆధ్వర్యంలో మెట్టుగూడ వై జంక్షన్ వద్ద స్థానిక మహిళలకు బతుకమ్మల యొక్క రంగురంగుల పూజలను అందజేయు కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ పాల్గొని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి అధికార ప్రతినిధి ప్రభుగుప్తా, ఎస్. రవీందర్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ మహేష్, యాదగిరి, తదితర బస్తీవాసులు పాల్గొన్నారు.

### బతుకమ్మ , దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ సీఎన్.రెడ్డి




రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఆడపడుచులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొను బతుకమ్మ సంబురాలు అలాగే డివిజన్ ప్రజలు జరుపుకొను దసరా వేడుకలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ సీఎన్.రెడ్డి మున్సిపల్ శాఖ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని ఆలయాలు, ఎస్పీఆర్‌హిల్స్ గౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను సీఎన్.రెడ్డి గురువారం పరిశీలించి సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు.

ఫోటో 10 రహ్మత్‌నగర్ 2 పేరుతో ఉంది

### మదీనాలోని ఉమ్రా యాత్రకు బయలుదేరిన

# టిఎన్‌జిఓస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ కుటుంబీకులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఈనెల 4వ తేదిన నగరంనుంచి కుటుంబ సభ్యులతోకల్సి పవిత్రమైన మక్కా,మదీనాలోని ఉమ్రాహ్ యాత్రకు బయలుదేరారు. పవిత్రమైన కాబాలోగల ప్రార్థన స్థలంలో, ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు సుఖ,సంతోషాలతో ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,ఇతర మంత్రులు, టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, కేంద్ర సంఘం ముఖ్య నేతలు, ప్రాథమిక సభ్యులు,33 జిల్లాల సభ్యులందరు ఆయురారోగ్యాలతో ఉండాలని, యావత్ భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది, అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళాలని మనసారా అల్లాను ప్రార్థించినట్లు ఆయన ప్రత్యేకంగా మీడియా ప్రతినిధులకు తగిన సమాచారాన్ని అందజేశారు.

# మనో వేదనకు గురై చికిత్స కోసం వస్తున్న రోగులకు అవగాహన కల్పించండి

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయి పాల్



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎర్రగడ్డలోని మానసిక ఆరోగ్య కేంద్రంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ వారు గురువారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ పాల్ మాట్లాడుతూ మనో వేదనకు గురై మీ వద్దకు చికిత్స కోసం వస్తున్న మానసిక రోగులకు అవగాహన కల్పించడంతో పాటు సమాజంలో వారి జోక్యం ఉండేవిధంగా కృషి చేయాల్సిన అవసరముందని స్పష్టం చేస్తు పాల్ చేతుల మీదుగా వివిధ ఆటల పోటీలలో పాల్గొన్న పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు బహుమతులను అందజేసి వారికి పలు సూచనలు చేశారు. అనంతరం జస్టిస్ పాల్ మహిళా క్లోజ్డ్ వార్డ్ అలాగే ఫోరెన్సిక్ వార్డును సందర్శించి అందుతున్న సేవల వివరాలను అక్కడ ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెషన్స్ న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి, పోలీసు శాఖ వెస్ట్ జోన్ ఏసీపీ వెంకటరమణ, ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయ సూపరింటెండెంట్ డాక్టర్ అనిత, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుధారాణి, హెచ్ఓడి డా. పద్మజ, ఆర్ఎంఒ డా. వివస్వాన్, డా.ఫణికాంత్, డా.హృషికేశ్, డా.రఘువీర్, అధ్యాపకులు, గ్రాడ్యుయేట్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటాకు బీజేపీ నివాళులు

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతదేశ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి తీరని లోటని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ ఈ రోజు పార్సిగుట్టలో ఏర్పాటు చేసిన సంతాపంలో పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తించుకొని అతను నిర్వహిస్తున్నటువంటి టాటా గ్రూప్ కంపెనీలో వేలాదిమందికి జీవనోపాధి కల్పించి వారి గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజాబంధు రతన్ టాటా అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. నివాళులర్పించిన వారిలో బీజేపీ జిల్లా నాయకులు అసెంబ్లీ కన్వీనర్ నాగేష్ రెడ్డి, అధికార ప్రతినిధి ప్రభు గుప్తా, జాయింట్ కన్వీనర్లు మహేష్ దత్తు, ఎస్. రవీందర్, బీజేవైఎం కోశాధికారి గంగ పురుషోత్తం, సురేష్, నవీన్, పంపరా యాదిగిరి, బాలకృష్ణ, ఉమాపతి, బాలయ్య, తదితర బస్తీవాసులు పాల్గొన్నారు.

# గాయకుడు ఎన్‌సి శాస్త్రి ఇక లేరు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :ఎన్‌సి శాస్త్రి(70,నాగోల్)మంచి గాయకుడు. దాండి యా బృందాల నిర్వాహకుడు. పోలీసుశాఖలో ఉద్యోగబాధ్యతలు నిర్వహించారు. శాస్త్రి సతీమణి రైల్వేలో పనిచేసారు.ఆమె గత 3యేళ్ళక్రితం మరణించారు.శాస్త్రి కుమారుడు చైనాలో ఉద్యోగం చేస్తున్నాడు. మరో కుమారుడు ఉద్యోగవేటలో ఉన్నాడు. గత కొంత కాలంగా ఎన్‌సి శాస్త్రి అనారోగ్యంతో బాధపడుతున్నాడు.రైల్వే హాస్పటల్లో చికిత్స తీసుకున్నారు.బైపాస్ సర్జరీ కూడా జరిగింది.అనారోగ్యంతో ఓ ప్రైవేట్ హోంలో ఉంటున్న శాస్త్రి ఈనెల 7న స్వర్గస్తులయ్యారు.పలు సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు, గాయనిగాయకులు శాస్త్రి కి ఘననివాళులు అర్పించారు.స్నేహశీలి, మృదుస్వభావి,సహనశీలి , మంచి గాయకుడిని కోల్పోయామని,సాంస్కృతిక కుటుంబంలో తోటి సహచరుణ్ణికోల్పోయామని గాయని అపర్ణ ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.ఘననివాళులు అర్పించారు.

### జలమండలిలో సద్దుల బతుకమ్మ వేడుకలు





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలిలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండగను ఘనంగా జరుపుకొన్నారు. గురువారం రోజున ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జలమండలి మహిళ ఉద్యోగులు పూలతో బతుకమ్మను పేర్చి ఆడి, పాడి ... ఆనందంగా గడిపారు. అఖరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, ఐఏఎస్ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి... మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీంతో బోర్డు ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.



కూకట్ పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంగళరావు నివాసం వద్ద సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కలిసి పాల్గొన్నారు.

## వర్గీకరణ పిటషన్‌ల కొట్టివేత వెనక మోడీ, జస్టిస్ రమణల హస్తం : ఎస్సి వ్యతిరేక పోరాట సమితి




హైదరాబాద్ /మేజర్ న్యూస్ : ఎస్సి వర్గీకరణ. క్రిమిలేయర్ పైన రివ్యూ పిటిషన్ లను సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బెంచ్ డిస్మిస్ చేయడం వెనుక ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ చీఫ్ జస్టిస్ ఎన్. వి రమణల హస్తం ఉన్నదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, జాతీయ చైర్మన్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆరోపించారు. చేసారు. పాలకుల విధానంద్వారా సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకటించారన్నారు. రాజ్యాంగ వ్యతిరేకంగా సుప్రీం కోర్ట్ తీర్పు లు ఇవ్వడం జాతీయ, జ్యూడిషల్ స్వతంత్ర వ్యవస్థ సైతం కలుషితం అయిం దని దేశ ప్రజలకు తేట తెల్లం చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ తీర్పు తో మెజారిటీ దళిత సమాజం, మాల. బేగరి. నేతకాని. దాసరి. మహర్ వంటి కులాలు ఆందోళన చెంద వద్దని వడ్లమూరి చెపుతూ, రాజ్యాంగ పరమైన వెసులు బాటు, కురేటివ్ పిటిషన్ దాఖలు వంటి మరెన్నో అవకాశాలు ఉన్నాయని, దలితులు ప్రజా ఉద్యమం మోడీ. రేవంత్ రెడ్డి. చంద్రబాబు. ప్రభుత్వాలపై చేయాలిసిన అవసరం ఉందన్నారు. తిరుగుబాటు కు సిద్ధం కాకపోతే భవిషత్తు లేదన్నారు. డిసెంబర్ రెండో వారం లో దళితుల తిరుగుబాటు పేరుతో వర్గీకరణను వ్యతిరేకద్దాం, మాకు బాబా సాహెబ్ ఇచ్చిన రాజ్యాధికారం కావాల నే, నినాదం తో భారీ బహిరంగ సభను నిర్వహించడం ద్వారా సత్తా చాటాలని, జిల్లా స్థాయిల్లో ఆందోళన సభ లు నిర్వహించాలని, ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో నిర్మాణం చేయాలని వర్గీకరణ. క్రిమిలేయర్ కు అనుకూలంగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.కాంగ్రెస్. బీజేపీ, ప్రధాని మోడి ల పైన పోరాటం పెద్ద ఎత్తున నిర్వహించాలని. వర్గీకరణ కు వ్యతిరేకంగా ఉండే దళిత పార్టీ ల ప్రతినిధులను చట్ట సభ లకు ప%శీ%పడం ద్వారా వర్గీకరణ ను అడ్డుకోగలుగుతామని,దీనికి సమితి భాగ స్వామ్య సంస్థ లు కృషి చేయాలని సమావేశం తీర్మానం చేసారు. ఈ కార్యక్రమం లో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్. వి. ఎల్. రాజు. రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు.మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు. %జం% రోజా లీలా. దళిత బహుజన పార్టీ గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు. %=ా×% రాష్ట్ర అధ్యక్షులు ఎ. అశోక్. వంచిత్ బహుజన్ అఘాడి %ఎదీూ% రాష్ట్ర కార్యదర్శి తీగల. శేఖర్. మాలమహానాడు(పీవి రావు ) జాతీయ అధ్యక్షులు పబ్బతి. శ్రీ కృష్ణ. హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పెండ్యాల సినీల్ చంద్ర రావ్.ఆదివాసీ హక్కుల వేదిక రాష్ట్ర కన్వీనర్ కొర్రా హరీష్.లంబాడి హక్కుల పోరాట సమితి LHPS రాష్ట్ర నాయకులు మలోవత్.రవీంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్‌లో వారాహి సిల్క్స్ షో రూమ్ ప్రారంభం





హైదరాబాద్ మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ రోడ్ నెంబర్ 36 లో వారాహి సిల్క్స్ షో రూమ్ ని నంద మూరి బాలకృష్ణ మరియు సినీనటి మీనాక్షి చౌదరి ప్రారం భించారు. ఈ సందర్భంగా వారాహి సిల్క్స్ చైర్మన్ లు ఏచురి స్పందన, ఏచురి మణిదీప్ లు మాట్లాడుతూ మేము గతం లో కన్యాకాపరమేశ్వరి సిల్క్ స్టోర్ 1969 లో గుంటూరులో ప్రారంభించి 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు పట్టు వస్త్రాల ప్రపంచాన్ని ప్రారంభించాలని ఏచూరి సత్యనారాయణ గారి ఆశీస్సులతో. ఈ షో రూమ్ ప్రారంభించాం మా షో రూమ్ లో చీరల్లో రారని అయినా కంచి వరం పట్టు సిల్క్స్ స్టోర్ ని మహిళలకు నచ్చే బనారస్, బందిని, ఉప్పాడ లాంటి చాలా రకాల వస్త్ర ప్రపంచాన్ని జూబ్లీహిల్స్ లోని రోడ్ నెంబర్ 36 లో ఏర్పాటు చేయడం గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా అద్భుతమైన ఆఫర్లు కస్టమర్స్ కోసం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి 25,000 కొనుగోలు పై 0.500 గ్రామల గోల్డ్ కాయిన్, 50 వేల కొనుగోలుపై 1 గ్రాము బంగారు కాయిన్, ఒక లక్ష కొనుగోలు పై 2 గ్రామల గోల్డ్ కాయిన్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. మునుపెన్నడు లేని విధంగా చాలా రకాల వెరైటీ వస్త్రాల ను కొనుగోలు చేసుకునేందుకు అందరికి అందుబాటు ధర లో ఉన్నాయి అని అన్నారు. ఇదే మా ఆహ్వానంగా భావించి అందరూ రాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారాహి స్టోర్ మేనేజర్లు, సూపర్వైజర్లు,సేల్స్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సాహిత్య సభలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వరంగల్ లో రెండేళ్లకొకసారి జరిగే బి సి లిటరరీ ఫెస్టివల్ డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిపారు. అఃదులో ప్రముఖ కవి, బహుళ పత్రిక సంషపాదకురాలు జ్వలితకు సావిత్రిబాయి పూలే క్రాంతి జ్యోతి పురస్కారం అందజేశారు. బి సి లిటరరీ ఫెస్టివల్ లో అనేక మంది బీసీ కవులు మేధావులు పాల్గొని బహుళ పత్రిక, బీసీ చౌక్, మల్లెసాల, కుదుర వంటి పుస్తకాలు ఆవిష్కరణలు జరిగాయి. పెద్దలు కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత, బహుభాషా వేత్త నలిమెల భాస్కర్, ఆచార్య వేటూరి శ్రీదేవి, అన్నవరం దేవేందర్, ప్రభంజన్ యాదవ్ అనేకమంది ప్రము ఖులు పాల్గొన్నారుఈమెరకు కార్యక్రమ విశేషాలు ఓ ప్రకటనలో తెలిపారు.

## రతన్ టాటాకు 'భారత రత్న' ఇవ్వాలి

### ప్రముఖ వ్యాపారవేత్త, కళాబందు డాక్టర్ జి.అనూహ్యారెడ్డి



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : పేదవాడి 'కారు' కలలను తీర్చిన పారిశ్రామిక దిగ్గజం, టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ నావల్ టాటా(86) మృతి పట్ల ప్రముఖ వ్యాపారవేత్త, కళాబందు డాక్టర్ జి.అనూహ్యారెడ్డి గురువారం ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ, విదేశాల్లో అనేక కంపెనీలు స్థాపించి బడుగు, బలహీన వర్గాల వారికి జీవనోపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలం పాటు పారిశ్రామిక రంగంలో తనదైన ముద్రవేసి, పేదలపక్షాన నిలిచి నేడు ఎందరికో ఆదర్శంగా ఉన్న టాటాకు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఆయన సంపాదించిన ఆస్తిలో దాదాపు 65శాతం పేదలకు అందించిన మానవతావాది టాటా అంటూ కొనియాడారు. తన ఆశయాలు ఎక్కడ పక్కదారి పడతాయో అనే ఆందోళనతో వైవాహిక జీవితానికి కూడా దూరంగా ఉన్న వ్యక్తి టాటా అని పేర్కొన్నారు. నేటితరంతో పాటు, రానున్న తరాలకు కూడా టాటా ఒక ఆదర్శవంతమైన వ్యక్తి అని అనూహ్య రెడ్డి తెలిపారు.

## దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన నేతలు గొట్టిముక్కల, మాధవరం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :దసరా పర్వదినాన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కెపిహెచ్బి లోని రైతుబజార్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్ శ్రీనివాస్) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండపం నిర్వాహకులు సోను, కొండల్ రావు, రమేష్, నళినీ కాంత్, ప్రశాంత్ అకెళ్ళ, రంగమోహన్, ప్రవీణ్, సత్తిబాబు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను ముంచిన కేసీయార్. డా. చొప్పరి




హైదరాబాద్ / మేజర్ న్యూస్ : గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాల్లో అత్యధిక శాతంగా ఉన్న ముదిరాజ్ కులాన్ని నిర్లక్ష్యం చేసిన కారణం గానే బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలు చేసామని, తెలంగాణ ముదిరాజ్ మహాసభ. అధ్యక్షులు. డా, చొప్పరి శంకర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. నగరం లోని ముదిరాజ్ మహా సభ. రాష్ట్ర కార్యాలయంలో, ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే రోజు పరేడ్ గ్రౌండ్ లో ముదిరాజుల ఆత్మ గౌరవం మహా సభ జరిగి సంవత్సరం గడిసిన సందర్భంగా జాతి, యువకులు, పెద్దలు. కష్ట జీవులైన మహిళల్లో స్ఫూర్తి ని కలిగిగించిందానికి ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని డాక్టర్ వెల్లడించా రు. కేసి ఆర్ కు ముదిరాజ్ లు సహకరించరని కుట్ర పూరతంగా జాతి నాయకులు ఏ పార్టీల్లో ఉన్నా, వారి ఆస్తులు. వ్యాపారా లను తీవ్ర స్థాయిలో కోలు కోకుండా ఆర్థికంగా దెబ్బతీ సా రని, గత ప్రభుత్వానికి దిరాజ్ లు తగిన సమయం లోఆయనకు గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. ముదిరాజ్ ల సంక్షేమం కోసం కేటాయించిన 5ఎకరాలు భూమి, ముదిరాజ్ లకు చెందకుండా పోయిందని. ఎమ్మెల్సీ. బండా ప్రకాష్ తన సొంత స్థలంలా అక్కడి భూమిని తన ట్రస్ట్ గా మార్చుకుని. జాతి ప్రజలకు ద్రోహం చేశారని. తక్షణమే ట్రస్ట్ ను రద్దు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతికి అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.కెసిఆర్ తమ జాతికి మేలు చేస్తారనే భ్రమల్లో 2014-2018 లో తెరాస ను గెలిపించడానికి జాతి మొత్తం కృషి చేస్తే, మమ్మలిని నిలువునా ధగా చేసిన కేసిఆర్ ఓటమే లక్ష్యంగా కృషి చేసి కాంగ్రెస్ ను గెలిపించా మని, ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి పలు సభల్లో గుర్తుచేయడం గమనార్హం అన్నారు. ముదిరాజ్ లు కాంగ్రెస్ గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ముదిరాజ్ లు భారీ ర్యాలీ లు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన జి. ఓ నెంబర్ 6 ను కావాలని నిర్లక్ష్యం చేయడం కారణం గా జాతి కోలుకోలేని ధగాకు గురిఐందని చొప్పరి ఆవేదన వ్యక్తం చేశారు.ముదిరాజ్ కార్పొరేషన్ కు 10వేల కోట్లు కేటాయించాలని, జీవో 15 కొనసాగిస్తూ, ముదిరాజ్ లను బీసీ, ఏ లోగ్రూపులో కొనసాగించాలని,జాతి జనాభా బీసీల్లో 14.7%-%/. ఉన్న తమకు కార్పొరేషన్ చైర్మన్ లు, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో నామినేటెడ్ పదవులు, దేవాలయ పాలక మండలిలల్లో స్థానం,స్థానిక సంస్థ ల ఎన్నికల్లో జడ్ పి టీ సి, ఎంపీటిసి, ల్లో ముదిరాజ్ లకు చోటు కల్పించి న్యాయం చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. సభలో ప్రధాన క్రాయదర్శులు, మద్దెల సంతోష్ ముదిరాజ్, బోళ్ల కరుణాకర్, సలెంద్ర శివయ్య ముదిరాజ్, ఆర్ వేంకటేష్ ముదిరాజ్,

## బాలానగర్ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సీఐని కలిసిన కాంగ్రెస్ నేత భాషిపాక యాదగిరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ నరసింహారాజు ను వివేకానంద నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకన్న బాలానగర్ నూతన సీఐగా పదవి భాద్యతలు చేపట్టిన సందర్భంగా తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించించారు. ఈ మేరకు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ముక్కు సూటిగా పనిచేస్తారని ఆశాభావం భావం వ్యక్తం చేశారు.

## శ్రీ వైష్ణవి దేవి అవతారంలో భక్తులకు దర్శనం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో నవరా త్రోత్స వములలో భాగంగా 8వ రోజు శ్రీ సరస్వతి అమ్మవారు శ్రీ వైష్ణవీ దేవి అవతారములో భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీ దుర్గా మాత ఆలయములో ప్రత్యేక అభిషేకము మరియు సామూహిక చండీ హెూ మములో భక్తులు పాల్గొని శ్రీ అమ్మ వార్లను దర్శిం చుకొన్నారు.

# అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

● భారీ సంఖ్యలో హాజరైన మహిళలు ● సాకి చెరువు కట్టపైన వెల్లివిరిసిన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు..
● అలరించిన జానపద గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ● ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రేలా రే రేలా గంగ, బిత్తిరి సత్తి
● విజేతలకు నగదు బహుమతుల అందచేత ● ప్రజలకు ఎల్లప్పటికీ రుణపడి ఉంటాం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





పటాన్ చెరు మేజర్ న్యూస్ : సద్దుల బతుకమ్మ సంబరాలు పటాన్చెరులో అంబరాన్ని అంటాయి. శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో వేలాదిమంది మహిళలు తమ బతుకమ్మలతో హాజరయ్యారు. ప్రముఖ జానపద గాయని రేలారే రేలా గంగా ఆధ్వర్యంలోని బృంద సభ్యులు ఆలపించిన బతుకమ్మ గీతాలకు అనుగుణంగా మహిళలు బతుకమ్మ ఆడారు. బిత్తిరి సత్తి హాస్యం అందరినీ అలరించింది. సాయంత్రం ఐదు గంటల ప్రారంభమైన సంబరాలు రాత్రి 11 గంటల వరకు నిర్విరామంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ..పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం నుండి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో పటాన్ చెరు పట్టణ ప్రజల సహకారం, మద్దతు అత్యంత కీలకమన్నారు. పటాన్ చెరు ప్రజలకు జీవితాంతం తమ కుటుంబం రుణపడి ఉంటుందని తెలిపారు. గత 12 సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరి ఆనందంలో పాలుపంచుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ పట్టణ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఉత్తమ బతుకమ్మల కు నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి 25 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 20 వేల రూపాయలు, తృతీయ బహుమతి 15 వేల రూపాయలును



విజేతలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కుమార్తె, కోడలు, మనుమరాల్లు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, పట్టణ పుర ప్రముఖులు, గూడెం కుటుంబ సభ్యులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యంలో తేమ శాతాన్ని తగ్గించే యంత్రం పనితీరు సివిల్ సప్లై కమిషనర్ కు నివేదిక అందిస్తాం జిఎం భాస్కరరావు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. బీ ధాన్యంలో తేమ శాతాన్ని తగ్గించే యంత్రం పనితీరు సివిల్ సప్లై కమిషనర్ కు నివేదిక అందిస్తామన్నారు. జిఎం భాస్కరరావు తెలిపారు.గురువారం మెదక్ మార్కెట్ యార్డ్ లో సివిల్ సప్లై డిఎం హరికృష్ణ ఆధ్వర్యంలో, క్వాలిటీ కంట్రోల్ జిఎం భాస్కరరావు , క్వాలిటీ కంట్రోల్ డీఎం సైదులు జిల్లాలో ఉన్న సొసైటీ చైర్మన్ లకు, సీఈఓ లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిఎం భాస్కరరావు మాట్లాడుతూ మెదక్ జిల్లా టేక్మాల్ మండల రైతు ఉత్పాదక సహకార సంఘం సభ్యులు ధాన్యంలో తేమ శాతాన్ని తగ్గించే యంత్రాన్ని కొనుగోలు చేయడం జరిగిందని పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు ఆ యంత్రం యొక్క పనితీరు, యంత్రం ఖరీదు, రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందని అనే అంశాన్ని సంబంధిత రైతులు అవగాహన చేసుకున్నారన్నారు. పాడి డ్రైయర్ మిషన్ (ధాన్యంలో తేమశాతాన్ని తగ్గించే యంత్రం) రిపోర్టును సివిల్ సప్లై కమిషనర్ కు అందిస్తామన్నారు. రాష్ట ప్రభుత్వం తరఫున ప్రతి మార్కెట్ యార్డ్ లో ఒక్కొక్క పాడి డ్రైయర్ , ప్యాడి క్లీనర్ ఏర్పాటు చేయాలని మార్కెట్ డిపార్ట్మెంట్ వాళ్ళని కోరడం జరిగిందని చెప్పారుఈ యంత్రం వల్ల అకాల వర్షాల నుండి రైతులు తప్పించుకోవచ్చని అలాగే తొందరగా తేమ శాతం తగ్గించే వెసులుబాటు ఉంటుందన్నారు.రైతులకు ఈ యంత్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు.అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిన తొందర్లోనే తేమ శాతం తగ్గించి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే వెసులుబాటు ఉంటుందన్నరురైతులకు ఇది మంచి పరిణామం అన్నారు.జిల్లాలో ఉన్న సొసైటీ చైర్మన్ లందరూ ఈ యంత్రాన్ని విజిట్ చేశారని చాలామంది తీసుకోవడానికి ఇంట్రెస్ట్ గా ఉన్నారని తెలిపారు.టేక్మాల్ రైతులందరూ ఒక గ్రూపుగా ఏర్పడి 13 లక్షల పెట్టి కొనుగోలు చేశారని తెలిపారు. ఇది గంటకు 45 క్వింటాళ్ల వడ్లను డ్రై చేస్తుందని చెప్పారు. ప్రాథమిక సహకార సంఘాల కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకోవచ్చు అన్నారు.మ్యాచర్ లేదని, తాలు ఉందని వడ్లను రిజెక్ట్ చేయడమనేది ఉండదన్నారు.

## నూతన ఆర్టీవో కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ కేంద్రంలో గురువారం తాసిల్దార్ గ్రౌండ్ పక్కన నూతన ఆర్టీవో కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఆర్టీవో కార్యాలయం వచ్చినందుకు ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుంది మరియు జహీరాబాద్ వెళ్లాలంటే ఎంతగానో ప్రజలకు ఇబ్బంది కలుగుతుండే ఇప్పుడు అలా కాకుండా వారానికి రెండుసార్లు మన నారాయణఖేడ్ ఆర్టీవో కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు కానీ డ్రైవింగ్ లైసెన్స్ సేవలను ఇక్కడే ఉపయోగించుకోవచ్చు అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట డిప్యూటీ కమిషనర్ మరియు జహీరాబాద్ ఆర్టీవో మరియు ఆర్టీవో కార్యాలయ సిబ్బందులు మరియు ఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్ వివేకానంద,రాజేష్,హనుమా%శీ%డ్లు, మాజీద్, నర్సింలు, సద్దాం, రామకృష్ణ, కౌన్సిలర్లు,మరియు తహేర్ మండల నాయకులు పిఏసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి మాజీ సి డి సి చైర్మనే నరసింహారెడ్డి తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ రాథోడ్ శ్రీకాంత్, సర్దార్, మొహినుద్దీన్ షాదులు చిస్తి,అమృత్, తదితరులు పాల్గొన్నారు

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు భారతి నగర్ డివిజన్ లో ఎల్.ఐ.జి కాలనీ,ఓల్డ్ ఏం.ఐ.జి మరియు రామచంద్రాపురం డివిజన్ మల్లికార్జున నగర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ ఆదర్శ్ రెడ్డి గారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

### మంత్రికి స్వాగతం పలికిన
## మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మైనార్టీ నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో మార్కెట్ కమిటీ నూతన ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు ఈయొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంతుర్ సుధాకర్ రెడ్డి, మండల మైనార్టీ నాయకులు సుల్తాన్ పటేల్

## సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణకు దరఖాస్తు పూర్తి
### స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి .....సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తు లను పూర్తి చెయ్యాలి అని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు.సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలను మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ అధికారులు, రెవిన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గురువారం సమీక్ష నిర్వహించారు. సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ, ఇరిగేషన్,టౌన్ ప్లానింగ్, శాఖ ల సమన్వయము తో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు.జిల్లాలోని మున్సిపల్ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు. జిల్లాలో 8 మున్సిపాలిటీల పరిధిలో క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను శాఖ ల సమన్వయము తో పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.మున్సిపల్ కమీషనర్ లు టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాళ్యాకల్లో భారీ బతుకమ్మ



తూప్రాన్ మేజర్ న్యూస్ : మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో గ్రామానికి చెందిన జెగ్గ ప్రభాకర్ గౌడ్ ఇంటి నుండి తీసుకెళ్లడం ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో ఈ సంవత్సరం కూడా కాళ్లకాల్లోనే అతి పెద్ద బతుకమ్మను రంగురంగుల పూలు, పలు రకాల ఆకర్షణీయమైన డిజైన్లతో తయారుచేసిన బతుకమ్మ పైన అమ్మవారిని నిలిపి, డప్పు సప్పులతో సాంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా తీసుకువచ్చి బతుకమ్మను ప్రతిష్టించారు. కళ్యాకల్ గ్రామంలోనే అతి పెద్దదైన బతుకమ్మను చూసిన పలువురు భారీ బతుకమ్మను ఆసక్తిగా తిలకించారు. భక్తిశ్రద్ధలతో పూజలు జరిపి, ఆడపడుచులు బతుకమ్మ ఆడారు. అనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా జిగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారిపై భక్తితో, అత్యంత నిష్టతో పలు రకాల పూలు పత్రులతో తయారుచేసిన అతిపెద్ద బతుకమ్మను తన ఇంటి నుండి తీసుకురావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.